క్లుప్తంగా

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

రామన్నపేట : బీజేపీ మండల కమిటీని బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా తాటి పాముల లింగస్వామి, భువనగిరి వెంకటేశం, కంభంపాటి శివరంజన్, గుంటోజు క్రిష్ణమాచారి, మద్దెపురి ఐలయ్య, గజ్జెల రాము, ప్రధాన కార్యదర్శులుగా జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, కార్యదర్శులుగా బట్టి రమేష్, గన్నెబోయిన మధు, బెజ్జంకి శివకుమార్, బాత్క నరేష్, ఏనూతల సురేష్, రావుల నరేష్ కోశాధికారులుగా గంగదేవి గణేష్, రాపర్తి గణేష్‌లను నియమించారు. అదే విధంగా యువమోర్చా అధ్యక్షుడిగా జంగిలి కోటిలింగం(ఉత్తటూరు), ఓబీసీమోర్చా అధ్యక్షునిగా రాపోలు నరేష్(సిరిపురం), కిసాన్ మోర్చా అధ్యక్షునిగా గుండాల అంజయ్య(దుబ్బాక), సోషల్‌మీడియా కన్వీనర్‌గా మోటె సుధీర్‌లను ఎన్నుకున్నారు.

యువమోర్చా జిల్లా కార్యదర్శిగా సైదులు

బీజేపీ యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి సైదులను నియమిస్తూ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఉప్పునూతల జగదీశ్‌యాదవ్



జగదీశ్‌యాదవ్

భూదాన్‌పోచంపల్లి : బీజేవైఎం మండల అధ్యక్షుడిగా మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతుల జగదీశ్ యాదవ్ ఎన్నికయ్యారు. బుధవారం పట్టణ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్, మేకాల చొక్కారెడ్డి, పగడాల లింగస్వామి, ఉప్పునూతుల శ్రీశైలం, ఆమనగంటి సురేశ్, కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా అమరేందర్

వలిగొండ : బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా రేగూరి అమరేందర్‌ను నియమిస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ బుధవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్,బండారపు లింగస్వామి, కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, నాగెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఆహ్వానం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 25న నిర్వహించనున్న స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఆహ్వానిస్తూ బుధవారం దేవాలయ కమిటీ అధ్యక్షుడు అంకం వినోద్, ధర్మకర్తలు హైదారాబాద్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలను బహూకరించారు. అనంతరం ఉత్సవాల కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్ మోటె రజిత రాజు, ధర్మకర్తలు మోటె మహేశ్, చేరాల సుధీర్, వేశాల మురళి, కూరపాటి బాబు, కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, గోశిక శివకుమార్, చెరుకు శ్రీకాంత్, చేరాల శ్రీకాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే సామేల్

అడ్డగూడూరు : మండల పరిధిలోని వేల్దేవి గ్రామానికి చెందిన పలువురు నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెట్ రాచకొండ రమేష్, జిల్లా నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారిలో బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి నిమ్మల సత్తయ్య గౌడ్, కుంభం రామలింగయ్య, చిన్న వెంకటయ్య, కోటమర్తి సత్తయ్య, మంటిపల్లి సాలయ్య, ప్రదీప్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిల్లి సోమయ్య, పెద్ద సోమయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌గా కోరె పావని, ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా కోల శిరీష, కేజీబీవీ కమిటీ చైర్మన్‌గా తవిటి అనిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కప్రాయపల్లి చైర్మన్‌గా కొంగరి రేణుక ఎన్నికయ్యారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మోటకొండూర్: గర్భిణులు, బాలింతలు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని చాడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రీషన్‌పై తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శోభ, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

రామన్నపేట : మండలంలోని గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. రామన్నపేట మండలం ఉత్తటూరు- చిట్యాల మండలం వనిపాకల గ్రామాల మధ్య గల బీటీరోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. రోడ్లు పూర్తిగా ధ్వంసమై మట్టి రోడ్లను తలపిస్తున్నాయి. ఉత్తటూరు, ఇస్కిళ్ల, మునిపంపుల గ్రామాలకు వెళ్లే రోడ్లు మరీ దారుణంగా ఉన్నాయి. కంకరతేలిన గుంతల రోడ్లలో ఏళ్ల కాలంగా ఆ యా గ్రామాల ప్రజలు నరకం చూస్తున్నారు. కనీసం నడిచేందుకు కూడా వీలులేని దుస్థితిలో ఉడండంతో ఆయా గ్రామాల నుంచి ప్ర జలు అత్యవసర పరిస్థితుల్లో పట్టణానికి వెళ్లాలంటే వారు పడే బా ధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అధ్వానంగా మారిన రహదారులకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్ర జలు కోరుతున్నారు.



కంకర తేలి మట్టిరోడ్డును తలపిస్తున్న వనిపాకల-ఉత్తటూరు రోడ్డు



వనిపాకల శివారులో రోడ్డుపై ఏర్పడిన గుంతలు



ఉత్తటూరు శివారులో అధ్వానంగా ఉన్న రోడ్డు

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం

• మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో బుధవారం జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కనీసం మూడు ఎకరాలు ఉన్న వారికి కూడా రైతు బంధు ఇవ్వలేకపోయారన్నారు. దేశంలో కరెంటు సమృద్ధిగా ఉండడం వల్లనే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన కరెంటును మన రాష్ట్రానికి ఇక్కడి ప్రభుత్వాలు ఇవ్వగలుగుతున్నాయని అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో పలువురు కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గునగంటి అలేందర్ గౌడ్, ముక్కాముల మత్స్యగిరి, కందికట్ల అజయ్, శ్యామల నరేందర్, పనకబండ నుండి బత్తిని సతీష్ చేరిన వారిలో ఉన్నారు. ఆయా కార్యక్రమాల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ కన్వీ నర్ బందారపు లింగస్వామి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కడియం రామచంద్రయ్య,



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

నియోజకవర్గ కన్వీనర్ కాపు రవి, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, కొణతం నాగార్జున్‌రెడ్డి, మరాటి అంజయ్య, బొట్టు అబ్బయ్య, మంజుల, మనోహర్, ఎడ్ల రాము, తిరుమలేష్, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్ఫూర్తి క్లస్టర్‌ను సందర్శన

మోత్కూరులోని ఇక్కత్ హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సందర్శించారు. కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి

మండలం పాడిచేడులో కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ధీటి సంధ్యారాణి, నాయకులు చింతల నర్సిరెడ్డి, మధుసూదన్, శ్యాంసుందర్‌రెడ్డి ,మల్లేషం, గణేష్, సతీష్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

అడ్డగూడూరు : కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. అంబేద్కర్ చౌరస్తాలో పలువురితో మాట్లాడి ఓటు అభ్యర్థించారు. మండలంలో ఎండిన పంటపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన మండల స్థాయి వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, తుంగతుర్తి జాయింట్ కన్వీనర్ కురాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి,ఉపాధ్యక్షుడు పెద్ద భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా వేణుగోపాలస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలు, మహిళల కోలాటాలతో స్వామి వారిని ఊరేగించారు. వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను దేవాలయ కమిటీ అధ్యక్షుడు కొమిరె భాస్కర్ శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పెరుమాండ్ల ప్రభాకర్, ప్రధానకార్యదర్శి దిండు బాలారాజుగౌడ్, కోశాధికారి ఐతరాజు చిన్న భిక్షపతి, ఎంపీటీసీ శంకరమ్మ కిష్టయ్య, కాసుల అంజయ్యగౌడ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, పాటి సుధాకర్‌రెడ్డి, దిండు సుధాకర్, ఐతరాజు భిక్షపతి, వట్టిపల్లి బాలరాజు, పాంకుంట్ల దయాకర్, సత్యనారాయణ, లక్ష్మణ్, మోహన్, బస్వయ్య, నర్సింహ పాల్గొన్నారు.

ఊర పిచ్చుకలను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : పర్యావరణానికి ఎంతగానో మేలు చేసే ఊర పిచ్చుకలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిచ్చుకల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ వేసవి కాలంలో పిచ్చుకలకు ఆహారం, మంచినీటిని అందుబాటులో ఉంచి వాటి మరణాలను తగ్గించాలన్నారు. అంతరిస్తున్న పచ్చదనం, వ్యవసాయంలో మితిమీరిన రసాయనాల వాడకంతో పిచ్చుక జాతి అంతరించిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని నిరసన

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సెకండ్ ఏఎన్‌ఎంలు బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నీలమ్మ, జానకి, అనురాధ, సునిత, రేణుక, సంధ్యారాణి, గీత, సునిత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని తుక్కాపురం గ్రామంలో బుధవారం ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు శాతాన్ని పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గరిష్ట వేతనం , వేతనాలు కోరేవారి ఇంట్రాక్ట్ పనుల నాణ్యతను, రోడ్డు వెంట పెంచుతున్న చెట్లుకు నీటి సరఫరా చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని హన్మపురం గ్రామంలో ఏపీఓ బాలస్వామి, ఉపాధిహామి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సునంద, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహా రెడ్డిని హమాలీ సంఘం యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు జంగ నర్సయ్య, సివిల్ సప్లయ్ హమాలీ అధ్యక్షుడు రవి, జీడయ్య, శివ మల్లేష్, మత్స్యగిరి, సోమయ్య, రమేష్, యాదయ్య, పరశురాములు, మహేష్, వెంకటయ్య, కృష్ణ, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఏఏతో ప్రయోజనం లేదు

చౌటుప్పల్ : సీఏఏతో దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మాటూరి బాలరాజు అన్నారు. పట్టణ కేంద్రంలో తిరందాసు గోపి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగదేవి సైదులు, బూరుగు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, వెంకట్, గోవర్ధన్, మోహన్, బాలయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని బెల్టుషాపులపై బుధవారం ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. 50బీర్లు, ఏడు ఫుల్ బాటిళ్లు, 10 హాఫ్ బాటిళ్లు, 90ఎంఎల్‌లు 17 స్వాధీనం చేసుకున్నారు. కేసును రామన్నపేట పోలీసులకు అప్పగించారు.

భగత్‌సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి



మోటకొండూరు : మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్



ఆలేరురూరల్ : భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోటకొండూర్: భగత్‌సింగ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎంపీ ఎన్నికల్లో మోదీని గద్దె దించి ప్రజ్వాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బీరకాయల మధు, ప్రధానకార్యదర్శిగా బొలగాని అశోక్, మండల ఉపాధ్యక్షులుగా మారబోయిన దేవరాజు, హాజీ మస్తాన్, సహాయ కార్యదర్శిగా గట్టికొప్పుల శ్రీధర్, దామెర నర్సింహలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మహ్మద్ సహీమ్, ఆలేటి బాలరాజు, పాండు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

ఆలేరురూరల్ : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్)జిల్లా కార్యదర్శి బేజాడీ కుమార్ అన్నారు. ఆలేరు పట్టణంలోని స్థానిక ఎస్సీ హాస్టల్‌లో బుధవారం భగతిసింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకి పూల మాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో దుర్గప్రసాద్, శివమణి, లోకేష్, సన్నీ, రాకేష్, అభిషేక్, తేజ, సుదర్శన్, వాసు, నవనీత్, మోక్షిత్, ఉదయ్, సిద్దు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్:మండలంలోని బాహుపేట మధిర గ్రామ పరిధిలోని యాసోజిగూడెంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూడెం నరేష్, గొల్లపల్లి రాజు, కొండె బీరయ్య, ఆసర్ల స్వామి, బర్ల పరశురామ్, నరసింహులు యాదగిరి తదితరులున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి

రామన్నపేట : పెండింగ్‌లో ఉన్న పారిదుధ్య కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.వీరన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, భీంపాక నాగేష్, రాజ్‌కుమార్, గాదె యాదమ్మ, శేఖర్, యాదమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

పుష్కరిణిలో పుణ్యస్నానాలకు అనుమతివ్వడం సంతోషదాయకం

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైన గల విష్ణు పుష్కరిణిలో శ్రీస్వామి చక్ర తీర్థ స్నానం సందర్భంగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు అనుమతి ఇచ్చిన ఆలయాధికారులకు టీటీడీ లోకల్ అడ్వైజరీ మెంబర్ వడ్లోజు వెంకటేష్ బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. కొండపైన విష్ణు పుష్కరిణిలో ఎనిమిదేళ్లుగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో భక్తులు పుణ్యస్నానాలు చేయలేకపోయారన్నారు. ప్రస్తుత బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అనుమతి ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

యాదగిరిగుట్ట రూరల్: ఉచిత వైద్యశిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. మండలంలోని చొల్లేరు గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని 220 మందికి ఆరోగ్య పరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, ప్రత్యేకాధికారి జయ, పంచాయతీ సెక్రటరీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ



ఆలేరురూరల్ : ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలోని 6వ వార్డు బాహదూర్‌పేటలోని దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, సిద్దిరాజు, కుండె సంపత్, సిద్దులు, ఎల్లేష్, మహేష్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లిలో నిర్మించ తలపెట్టిన శ్రీబీరప్ప-కామరతి ఆలయ నిర్మాణ పనులను బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం కురుమ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, యాదగిరి గౌడ్, నగేష్, శ్రీశైలం, ముద్దసాని సిద్దులు, ఉప్పలయ్య, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని కూరెల్ల గ్రామంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాషబోయిన ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి నవీన్ యాదవ్, గణేష్, రాజమల్లు, పాపయ్య, రాములు, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

తిరందాసు గోపికి ఘన నివాళి



రామన్నపేట : తిరందాసు గోపి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : గోపి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : తిరందాసు గోపి ఆశయసాధనకు కృషి చేయాలని తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు గద్దె నర్సింహ, కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లావుడియా రాజు, తిరందాసు గోపి ట్రస్టు సభ్యులు కొలుపుల వివేకనందు, నాయకులు బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం తిరందాసు గోపి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కల్లూరి మల్లేశం, గౌరిగె సోములు, బందెల భిక్షం, గంటెపాక శివ, బూడిద భిక్షం, భీంపాక ప్రశాంత్, గట్టు నర్సింహ, తుర్కపల్లి నరేష్, గంటెపాక శ్రీ క్రిష్ణ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం తిరందాసు గోపి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, శ్రీరాములు, రాజు, శేఖర్, జంగయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సీపీఎం మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో బుధవారం కార్మిక ఉద్యమనేత, సీపీఎం నాయకుడు తిరందాస్ గోపి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లావుడియా రాజు, కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, దుబ్బాక జగన్, గూడురు కృష్ణారెడ్డి, యాదగిరి, భాను పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న ఉట్కూరి అశోక్

యాదగిరిగుట్ట: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్, కార్యదర్శి కాధూరి అచ్చయ్య అన్నారు. బుధవారం జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శులుగా గజం సంతోష్, కర్రె శ్రీకాంత్, దేవరకొండ నారాయణ, కార్యదర్శులుగా పసుల మహేష్, సుంచు శ్రావణ్, బోగ ఉదయ్, దొమ్మాట రాజు, మండల కోశాధికారిగా గంధమల్ల మహేష్, మండల కార్యవర్గ సభ్యులుగా తాడూరి వెంకటరాంరెడ్డి, బోగ నర్సింహులు, కంకల సిద్దులు, లక్ష్మీ నరసింహ రెడ్డిలను ఎన్నుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆజ్మీర కిషన్ నాయక్, కళ్లెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని జిల్లా టెలికాం అడ్వైయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని బూత్‌లకు బుధవారం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. తంగడపల్లిలోని 49వ బూత్ అధ్యక్షుడిగా బొలమోని శ్రీశైలం, 53వ బూత్ అధ్యక్షుడిగా కందుల నరేష్, కుంట్లగూడెం 06వ బూత్ అధ్యక్షుడిగా పిన్నింటి శివారెడ్డి, ప్రదానకార్యదర్శిగా మల్లెబోయిన పరమేష్, 7వ బూత్ అధ్యక్షుడిగా పర్సబోయిన శ్రీశైలం, ప్రధానకార్యదర్శిగా మల్లెబోయిన సురేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలలో గోవర్ధన్‌రెడ్డి, మల్లేషం, చిరంజీవి, సత్తయ్య, వెంకటేశం, రవి, సాయి, విఘ్నేష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన నాటి శివ బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ నాయకులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ భిక్షంగౌడ్, మల్లేషం, శ్రీధర్ బాబు, సురేందర్‌రెడ్డి, జంగయ్య ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న యువకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన బత్తిని మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం మైసమ్మ గుంటి యూత్ ఆధ్వర్యంలో రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య, బత్తిని నరసింహ, రాగటి మత్స్యగిరి, ఆరే శ్రీకాంత్, గడ్డం గణేష్, గడ్డం వెంకన్న, గడ్డం సాయిరాం, బత్తిని సాయికుమార్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని మోతీరాంతండాకు చెందిన బానోత్ లాలునాయక్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ నూనవత్ ఉమ్లానాయక్ పరామర్శించి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ హరికుమార్ నాయక్, నర్సింహ్మానాయక్, విజయ్‌నాయక్, తిరుపతినాయక్, వినోద్‌నాయక్, సేవనాయక్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ముక్కెర్ల కృష్ణకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య అందజేశారు. కార్యక్రమంలో చింత చంద్రయ్య, వల్లందాస్ వెంకన్న పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ పాలకవర్గానికి నామినేషన్లు

చౌటుప్పల్ : చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ఎన్నిక కోసం బుధవారం నామినేషన్లు స్వీకరించారు. వివిధ పదవులకు పోటీ చేయనున్న అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. అయితే అధ్యక్ష పదవికి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో ఆయనే అధ్యక్షుడిగా ఎన్నికకానున్నారు. అధికారికంగా ఈ నెల 22న ప్రకటించనున్నారు.

మామిడి తోట దగ్ధం

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని సర్వేపల్లిలో రైతు కల్వకుంట్ల రామకృష్ణారెడ్డికి చెందిన ఎకరం మామిడి తోట బుధవారం ప్రమాదవశాతు దగ్ధమైంది. రైతు ఫిర్యాదు మేరకు ఆర్ఐ మల్లికార్జున రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందచేయనున్నట్లు చెప్పారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్

తుర్కపల్లి: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే వేసివి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి, తహసీల్దార్ దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.